కొత్తగూడ : కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కూలీలకు రూ.12వేల జీవన భృతి ఇవ్వాలి

కొత్తగూడ : సుమారు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు రూ.12వేల భృతిని ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా కోశాధికారి గొంది సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడ మండల కేంద్రంలో ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 10 నుంచి 24 వరకు గ్రామాల్లో విస్తృత ప్రచారం, 25 నుంచి 30 వరకు మండల, డివిజన్ కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాపయ్య, పూణెం ప్రభాకర్, ల్యాదళ్ల రాజు, కొమ్మాలు, రాజోబయిన రాజు, నాగేశ్వర్‌రావు, వెంకన్న పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో..

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 11 : వ్యవసాయ కూలీలకు రూ.12వేల జీవన భృతి కల్పించాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడిన కూలీలకు పనిదొరకకం పట్టణాలకు వలస వెళ్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినవిధంగా వ్యవసాయ కూలీలకు జీవన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, వెంకన్న, శ్రీను, సతీశ్, రాజు పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేల జీవన భృతి ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న కూలీలకు ఉపాధి లేక, వలస వెళ్లలేక అర్ధాకలితో అలమటిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువులు ధరలను భరించలేక ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి కూలీలకు రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల కట్టయ్య, జానకిరాములు, బొమ్మగాని ఎల్లయ్య, పైండ్ల యాకయ్య, వెంకన్న, సుందర్, యాకూబ్, సైదులు పాల్గొన్నారు.

మందుల సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి

మాట్లాడుతున్న హేమంత్ సహదేవరావు

మహబూబాబాద్ రూరల్ : జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మందులు అం దించడంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని తెలంగాణ మెడికల్ సర్వీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ హేమంత్ సహదేవరావు బోర్కడే పేర్కొన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతిరోజూ మందుల స్టాక్‌ను పరిశీలించి ఆన్‌లైన్ ద్వారా ఇండెంట్‌ను పంపాలన్నారు. అనంతరం ఔషధ పోర్టల్‌లో నమోదు చేసిన మందుల వివరాలను పరిశీలించారు. వైద్యశాల పరిసరాలు, రోగుల గదులు, ఆపరేషన్ థియేటర్లను సందర్శించి, రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, సూపరిండెంటెంట్ శ్రీనివాస్‌రావు, డీఎంహెచ్‌వో మురళీధర్, గఫార్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష

నెల్లికుదురు : ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై తహసీల్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం వ్యవసాయశాఖ అధికారులతో తహసీల్దార్ రాజు సమీక్ష నిర్వహించారు. ధాన్యంలో తేమ శాతం 17కు మించకుండా, తాలు, తుప్పు లేకుండా చూసుకోవాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం రాశులు వేర్వేరు పోయాలని, రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని, గన్నీ సంచులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్న నేపథ్యంలో శుభ్రం చేసిన ధాన్యాన్ని తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో 4 రకాల రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఏఈవోలు ప్రవీణ్, చందన, కల్యాణి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, the undersigned **MANORANJAN POLALA, S/o. POLALA THIRUPATHI REDDY,** R/o. H.No. 1-7-1229, Advocates Colony, Road No. 3, Hanamkonda, Hanumakonda District - 506001, TG, India, have changed my name to **POLALA MANORANJAN REDDY** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

I, **MADI SRILATHA W/o MADIREDDY RAMCHANDRA REDDY** (Old Name) R/o. H.No. 1-9-735/2, Postal Colony, Subedari, Hanamkonda, Hanumakonda Dist. TG, India, I have changed my name from **MADI SRILATHA** to **EDUNOORI JYOTHI.**
NTW-000

CHANGE OF NAME

I, the undersigned **SRUJANA POLALA, W/o. POLALA MANORANJAN,** R/o. H.No. 1-7-1229, Advocates Colony, Road No. 3, Hanamkonda, Hanumakonda District - 506001, TG, India, have changed my name to **POLALA SRUJANA REDDY** and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అధైర్యపడొద్దు..అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

కురవి: నల్లెల్లలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, నవంబర్11 : కార్యకర్తలు అధైర్యపడొద్దని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. కురవి మండలం నల్లెల్ల కాంగ్రెస్ నాయకుడి దాడిలో గాయపడిన నల్లెల్ల గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు నిమ్మలగంటి కృష్ణమూర్తిని సోమవారం ఆయన పరామర్శించారు. దాడి వివరాలు తెలుసుకొని డోర్నకల్ పోలీసులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలనే విషయం అధికార పార్టీ మరిచి పోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన, పనితీరును ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. అధికారం ఉందని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడులకు తెగబడడం విచారకరమన్నారు. ప్రజాస్వామ్యంలో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ సాధన కోసమే పుట్టిందని, పోరాటాలు కొత్త కాదన్నారు. దాడులకు భయపడేది లేదని, తెలంగాణ ప్రజల సంక్షేమం నిరంతరం కృషి చేస్తామన్నారు. నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని, క్రమశిక్షణకు మారుపేరు తన కార్యకర్తలని గుర్తు చేశారు. గెలుపుతో పొంగడం.., ఓటమితో కుంగడం జీవితంలో లేదని, చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పోరాడతానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోటలాలయ్య, బండి దీపక్, నామసైదులు, గుండబోయిన ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ సంజీవ్ నాయక్, అజ్మీరా కిరణ్, పాల శ్రీను, తేజావత్ మంగీలాల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

డోర్నకల్ : డోర్నకల్ పట్టణానికి చెందిన రాధేశ్యామ్ లడ్డా(71) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విద్యాసాగర్, మాజీ సర్పంచ్‌లు పాండూనాయక్, సమ్మిరెడ్డి, జిల్లా నాయకులు పిచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సతీశ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

- **రైతులను ఇబ్బందిపెట్టొద్దు**
- **కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్**

నెల్లికుదురు మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న కలెక్టర్

నెల్లికుదురు, నవంబర్ 11 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందిపెట్టొద్దని, పకడ్బందీగా కొనుగోళ్లు నిర్వహించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు, నైనాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా ధాన్యం కొనుగోలు, రవాణా చేయాలని చెప్పారు. ధాన్యాన్ని విక్రయించాక డబ్బులు ఆన్‌లైన్ విధానం ద్వారా చెల్లించాలని సూచించారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మాయిశ్చర్ చూసి ధాన్యాన్ని సేకరించాలని, గన్నీ సంచులను సిద్ధంగా ఉంచుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లయ్ డీఎం కృష్ణవేణి, తహసీల్దార్ రాజు పాల్గొన్నారు.

కేసముద్రంలో మార్కెట్‌లో తనిఖీలు

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను సోమవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తనిఖీ చేశారు. మద్దతు ధరకు ధాన్యం కొనుగోళ్లు చేపట్టి నిల్వ చేయడానికి మార్కెట్‌లోని గోదాములను పరిశీలించారు. యార్డులో రైతులతో మాట్లాడారు. అధికారులకు సలహాలు, సూచనలు అందించారు. ఇంటింటి సర్వేను సత్వరమే పూర్తి చేయాలని సూ చించారు. ఆయన వెంట డీఎంవో వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డీఎం కృష్ణవేణి, డీఎస్‌వో ప్రేమ్‌కుమార్, కార్యదర్శి అమరలింగేశ్వరరావు, డీటీ ఎర్రయ్య, ఎంపీడీవో ఉదయశ్రీ పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

సత్యనారాయణపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోరం

గార్ల, నవంబర్ 11: సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం ఆయన సత్యనారాయణపురం విద్యుత్ సబ్‌స్టేషన్, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.30లక్షలతో ముల్కనూర్, పోచారం, శేరిపురం గ్రామాల్లో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. కాటమయ్య గుడి ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్, డీటీ సుధాకర్, సీఈవో వెంకటేశ్వర్లు, ఏఈ మహేందర్‌బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామారావు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 11 : తెలంగాణ మైనార్టీ సంక్షేమ దినోత్సవంలో భాగంగా స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని సోమవారం మైనార్టీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు ముఖ్యఅతిథగా హాజరై మాట్లాడారు. గురుకుల విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలు 40శాతం పెంచడం జరిగిందని, ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఇక్బాల్, అక్రమ్, ఆలీమ్, జాకీర్, ఆలీఖాన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

ఇనుగుర్తి, నవంబర్ 11 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 1981-82పూర్వ విద్యార్థులు టై, బెల్టులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రూపారాణి మాట్లాడుతూ.. సుమారు రూ.30 వేల విలువైన టై, బెల్టులు అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని కష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వద్దిరాజు మోహన్, దార్ల రామ్మూర్తి, గంజి తిరుపతిరెడ్డి, రామగిరి వెంకటేశ్వర్లు, శ్రీరంగం, రాములు, ఉపాధ్యాయులు రాజేందర్, ప్రణయ్, యాకయ్య పాల్గొన్నారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు : మండలంలోని జయ్యారం ప్రాథమిక పాఠశాలలో సోమవారం దాతలు అందించిన బెల్టులను ఎంఈవో రవికుమార్ విద్యార్థులకు అందజేశారు. కష్టపడి చదివితేనే విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థాయికి ఎదుగుతారన్నారు. అనంతరం బెల్టుల వితరణ చేసిన సత్యప్రశాంత్, వెంకటేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఉష్మశ్రీ, అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీని సందర్శించిన డీఈవో

కురవి, నవంబర్ 11 : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి వీ రాజేశ్వర్ సోమవారం సందర్శించారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఎన్ఎస్సీ నామినల్ రూల్స్ అన్ని స్కూళ్లలో అమలయ్యేలా ఎంఈవోలు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవోతోపాటు ఏఎస్సీ సంతోష్, ఎంఐఎస్ ప్రభాకర్, కంప్యూటర్ ఆపరేటర్ విజయలక్ష్మి ఉన్నారు.

టీవీ స్క్రీన్ పగులగొట్టిన దుండగులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 11 : మండలంలోని జమాండ్లపల్లి హైస్కూల్‌లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన టీవీ స్క్రీన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టినట్లు రూరల్ ఎస్సై దీపికా రెడ్డి తెలిపారు. హెచ్ఎం సమ్మెట వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

మహబూబాబాద్ రూరల్ : ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి మరియన్న అన్నారు. సోమవారం ఆయన అమనగల్ గ్రామంలో సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు తేళ్ల లింగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

బంజారా షాప్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

బంజారా వేషధారణలో మాజీ ఎమ్మెల్యే

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 11: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బంజారా హ్యాండ్ క్రాఫ్ట్ షాపును సోమవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సందర్శించారు. బంజారా జాతి దుస్తులు ధరించడం అంతరించిపోతున్న తరుణంలో చక్కని ఆలోచనతో షాప్ ఏర్పాటు చేసిన నేతాజీ శ్రీనునాయక్‌ను అభినందించారు. అనంతరం బంజారా దుస్తులను ధరించి ఆకట్టుకున్నారు.

రైతుకు నష్టం చేస్తే సహించేది లేదు

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ఎల్‌బీతండాలో వాసవి జిన్నింగ్ మిల్లులో సీసీఐ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పెద్దవంగర, నవంబర్ 11 : వ్యాపారులు రైతులకు నష్టం చేయాలని చూస్తే సహించేది లేదని.. రైతును రాజు చేయాలనే సంకల్పంతోనే ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం ఆమె మండలంలోని లోట్లబండా తండా జీపీ పరిధిలో వాసవి ఇండస్ట్రీస్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన పంటను తమ సొంత గ్రామాల్లో అమ్ముకోవాలనే లక్ష్యంతోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులున్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ భట్టూనాయక్, నాయకులు సురేశ్, మురళి, వెంకన్న, ఉప్పలయ్య, గోపాల్‌నాయక్, వెంకటనారాయణగౌడ్, వాసవీ ఇండస్ట్రీస్ యాజమాన్యం శ్రావణ్, ప్రసాద్, ప్రశాంత్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

ఈ నెల 13న జాబ్ మేళా

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 11 : జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ వారు ఈ నెల 13న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాది అధికారి రజిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్ మెడికల్ టర్మినాలజీ, హ్యూమన్ అనాటామీ, ఫిజియాలజీ, బేసిక్ కంప్యూటర్‌పై శిక్షణ ఇచ్చిన అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తారని అన్నారు. 18 నుంచి 29 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు అర్హులని, సమాచారం కోసం జిల్లా ఉపాధి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

జిల్లాలో నకిలీలను అరికట్టాలి

మహబూబాబాద్ రూరల్ : జిల్లాలో నకిలీ జర్నలిస్టులను అరికట్టాలని సోమవారం పలువురు జర్నలిస్ట్‌లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. తప్పుడు వార్త కథనాలు రాసి అధికారులు, సిబ్బందిని ఇబ్బంది పెడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. ఎలాంటి మీడియా సంస్థల కార్డ్‌లు లేకుండా రిపోర్టలమని చెబుతూ అధికారులను ఇబ్బంది పెడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యోగుల జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు.

యథావిధిగా పత్తి కొనుగోళ్లు

మహబూబాబాద్ రూరల్ : జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ యజమానులు నిరవధిక సమ్మెను విరమించినందున యథావిధిగా సీసీఐ పత్తి కొనుగోళ్లు జరుగుతాయని వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ శంషీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు తమ పత్తిని మార్కెట్ సీసీఐ కొనుగోలు కేంద్రానికి తరలించి మద్దతు ధర పొందాలన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- **ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్**
- **మరిపెడలో జోనల్‌స్థాయి క్రీడలు ప్రారంభం**

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే

మరిపెడ, నవంబర్ 11 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోని రాణించి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో నాలుగు రోజులపాటు కొనసాగనున్న 10వ జోనల్ స్థాయి క్రీడలను సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడాపతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి జిల్లాకొక క్రీడా పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించడమేగాక జాతీయ సమైక్యతకు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ స్వరూపారాణి, జిల్లా క్రీడాధికారి జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ యాదగిరిరెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈవో అనిత, మున్సిపల్ చైర్మన్ నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మరిపెడ : కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకొని మద్దతు ధర పొందాలని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ రైతులకు సూచించారు. మండలంలోని అబ్బాయిపాలెం, మరిపెడ, చిల్లంచర్ల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, నాయకులు యుగేంధర్‌రెడ్డి, సుధాకర్, రాంలాల్, అంబరీష, తాజొద్దీన్ పాల్గొన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు

కేసముద్రం, నవంబర్ 11: పత్తి వ్యాపారులు, మిల్లర్లు సమ్మె విరమించడంతో నేటి నుంచి మార్కెట్‌లో యథావిధిగా పత్తి కొనుగోళ్లు ప్రారంభమవుతాయని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిల్లరు, వ్యాపారులతో మార్కెటింగ్ శాఖ మంత్రి, అధికారులు సమావేశమై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించినట్లు తెలిపారు.మార్కెట్‌ను సీఐ సర్వయ్య, ఎస్సై మురళీధర్‌రాజు సందర్శించారు.

టీపీటీఎఫ్ జిల్లా నూతన కమిటీ

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 11 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీని సోమవారం పట్టణంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలోని జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, పరిశీలకురాలిగా సిద్దోజు కవిత వ్యవహరించారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా బలిష్ఠ రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పులిచింతల విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, సాంబయ్య, ప్రభాకర్, కార్యదర్శులుగా సాయిబాబా, ఉపేందర్, వెంకటేశ్వర్లు, శ్రీలత, బాలు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా కొత్త వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లుగా చుంచు శ్రీశైలం, సువర్ణ, ఐలయ్యను ఎన్నుకున్నారు.

మహనీయుల జీవిత చరిత్రను చదవాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 11 : దేశం కోసం పోరాటం చేసిన మహనీయుల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య అంటే వెలుగు అని, విద్య మాత్రమే మన జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. చరిత్రలో కవులు, రచయితలు వారి మనోభావాలు, జీవిత సత్యాలను చదవడం ద్వారా వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏ సమన్వయ కర్త అనిల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శ్రీనివాస్, అన్నపూర్ణ, అధ్యాపకులు సుమన్, నరేశ్, ఉదయ్, నాగరాజు పాల్గొన్నారు.

కలెక్టర్‌పై జరిగిన దాడిని ఖండించాలి

మహబూబాబాద్ రూరల్ : వికారాబాద్ కలెక్టర్‌పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు వడ్డేబోయిన శ్రీనివాస్, మహ్మద్‌రఫీ కోరారు. విధి నిర్వహణలో ఉన్న కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై కొంతమంది రైతుల పేరుతో జరిపిన దాడిన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కొడంగల్ డెవల్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి మీద సైతం దాడి చేయడం జరిగిందని, దోషులు ఎంతటివారైనా శిక్ష విధించాలన్నారు. ప్రజాసేవలో ఉంటున్న ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నరేశ్, గణేశ్, రంజిత్, రాజు, రోహిత్ పాల్గొన్నారు.

సర్వే గడువును పెంచాలి

కేసముద్రం : సమగ్ర కుటుంబ స